# నార్వే కు రాష్ట్రపతి అధికార పర్యటన (అక్టోబర్ 13-14, 2014)

అక్టోబర్ 8, 2014

కింగ్డం ఆఫ్ నార్వే చక్రవర్తి హిస్ మేజేస్టి కింగ్ హరల్డ్ V ఆహ్వానం మేరకు భారత రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ నార్వే లో అక్టోబర్ 13-14 లలో అధికార పర్యటన చేయనున్నారు.

ఈ పర్యటనలో, రాష్ట్రపతి హిస్ మేజేస్టి కింగ్ హరల్డ్ మరియు రాచరిక పరివారములోని ఇతర సభ్యులు – హర్ మేజేస్టి రాణి సొంజ, హిస్ రాయల్ హైనెస్ క్రౌన్ ప్రిన్స్ హాకోన్ మరియు హిస్ రాయల్ హైనెస్ ప్రిన్సెస్ మెట్టే-మరిట్ లతో సమావేశమవుతారు. రాష్ట్రపతి ఇంకా ప్రధాన మంత్రి మిస్ ఎర్న సోల్బెర్గ్ మరియు స్తోర్టింగ్ (పార్లమెంట్) ప్రెసిడెంట్ శ్రీ ఓలేమిక్ తోమ్మెస్సెన్ తో కూడా సమావేశమవుతారు.

నార్వే మరియు భారత్ ల మధ్య చక్కటి స్నేహపూర్వకమైన బంధమున్నది. భారత్ నుండి జరుగుతున్న ఈ మొట్ట మొదటి రాష్ట్రపతి పర్యటన నార్వే మరియు భారత్ ల మధ్య స్నేహ మరియు సహకార బంధాలను మరింత బలపరచనుంది.

రాష్ట్రపతి తో పాటు వెలుతున్న ఉచ్చ స్థాయి దేలెగేషన్ లో ఓ మంత్రి, పార్లమెంట్ సభ్యులు, ఉన్నతాధికారులు, విద్యా సంస్థల సీనియర్ ప్రతినిధులు మరియు శాస్త్రవేత్తలు ఇంకా వ్యాపారవేత్తలు వున్నారు.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 8, 2014